

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఇద్దరు మంత్రులకు, ఎమ్మెల్సీకి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** రోడ్లు, భవనాలశాఖామంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్‌లశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రెండవసారి ఎమ్మెల్సీగా ఎంపికైన బీద రవిచంద్రలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఘనస్వాగతం పలికారు. పూలమాలలతో, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. మంగళవారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే దగుమాటి నివాసానికి వారు చేరుకున్నారు. మంత్రులకు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యే దగుమాటి సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు.

## కనీవినీ ఎరుగని రీతిలో ఎమ్మెల్సీ బీదకు భారీ గజమాలలతో పౌరసన్మానం






**కావలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రెండవసారి ఎంపికైన ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు కావలి ఎమ్మెల్యే దగుమాటి ఆధ్వర్యంలో కనీవిని ఎరుగనిరీతిలో భారీ గజమాలలతో పౌరసన్మాన ఊరేగింపు జరిగింది. మంగళవారం కావలి గ్రంధి కాంశ్య విగ్రహంనుంచి ఐ లవ్ కావలి సెల్ఫీపాయింట్ ఐకాన్ సెంటర్ వరకు దాదాపు ఒక కిలోమీటరు వరకు రోడ్డుపై పూలతోపరిచి ప్రత్యేకతను ఎమ్మెల్యే దగుమాటి చాటిచెప్పారు. ప్రతి కూడలిలో ఫ్రూట్స్‌తో తయారుచేసిన గజమాలలు, రోజా గజమాలలతో ఎమ్మెల్సీ బీదను క్రేన్ సహాయంతో సత్కరించారు. పూలవర్షంమధ్య బీద ఊరేగింపు సాగింది. ఈ ఊరేగింపులో మంత్రులు బిసి జనార్ధన్‌రెడ్డి, అనగాని సత్యప్రసాద్‌లు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు ప్రజలకు అభివాదం చేస్తూ ఐకాన్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ ఊరేగింపులో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతోపాటు కావలి నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు



## భవన నిర్మాణ సామాగ్రి రోడ్లను ఆక్రమించకుండా చర్యలు తీసుకోండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాలకు సంభందించిన సామాగ్రి రోడ్లను ఆక్రమించి, స్థానికులకు ఇబ్బందిగా మారకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూర్య తేజ వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్, రామచంద్రా రెడ్డి నగర్, వి.ఎమ్.ఆర్ నగర్ ప్రాంతాలలో కమిషనర్ మంగళవారం పర్యటించారు. స్థానిక మహాత్మా గాంధీ ప్రజా పార్కులో ప్రజలకు అవసరమైన వాకింగ్ ట్రాక్, టెన్నిస్ కోర్టు, జిమ్ పరికరాలను అందుబాటులోకి తెచ్చామని, పార్కులో అవసరమైన ఇతర మౌలిక వస్తువులను కల్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా నూతన డ్రైను కాలువల నిర్మాణం, ఇతర ఇంజనీరింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక దృష్టి సారించి ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్ధాలను అందించేలా ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నామని, డ్రైను కాలువల్లో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు వేయకుండా స్థానిక వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ల ఆవశ్యకతను ప్రజలందరికీ అవగాహన కల్పించి అన్ని గృహాలను భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, పశువులు రోడ్లపై విచ్చలవిడిగా సంచరించకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల సంక్షేమ పథకాలను స్థానిక సచివాలయాల ద్వారా అందజేస్తున్నామని, ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత సచివాలయంలో తెలియజేసి పరిష్కారాలు పొందేందుకు ప్రజలు చొరవ చూపాలన్నారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ సత్తార్ భాష, ఇతర ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన..



**కోవూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారి ఆంజనేయ స్వామి గుడి ప్రధాన రహదారిలో నడిరోడ్డుపై ఈ గుంత.. అధికారులకు కనబడలేదా.. అనే శీర్షికన మంగళవారం ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఈ మేరకు యుద్ధప్రాతిపదికన గుంత పడిన ప్రాంతంలో మొత్తం తొలగించి నూతనంగా స్లాబ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పర్యవేక్షణలో చేపట్టారు. దీంతో ఆ ప్రాంత వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 52.706 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 0, పెన్నా డెల్టాకు 30 , కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.796మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## బిల్లులు వెంటనే చెల్లించండి

- పార్కుల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మించండి
- దారిద్రరేఖ దిగునున్న పిల్లలను గుర్తించండి
- త్వరలో వీఆర్‌లో అడ్మిషన్లు
- విద్యార్థులకు ఎలక్ట్రిక్ బస్సులు



**నెల్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త - వైద్యం** పార్కుల్లో పనులు పూర్తి చేసిన వారి బిల్లులను వెంటనే చెల్లించాలని కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజకి రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. మంగళవారం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సమీక్ష నగరంలో చింతరెడ్డిపాలెంలో ఉన్న నారాయణ మెడికల్ కళాశాల మంత్రి క్యాంపు కార్యాలయంలో, నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. 46 పార్కుల్లో వారం రోజుల్లో జరిగిన పనుల వీడియో క్లిప్స్‌ను మంత్రి పరిశీలించాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ పెద్ద పార్కుల్లో కమ్యూనిటీ హాల్స్‌ని నిర్మాణాలు చేయాలన్నాడు. బిల్లులుఅందగానే మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేయాలని నారాయణ అన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి పిల్లలు, తల్లిలేని, తండ్రి లేని పిల్లలను గుర్తించమని సచివాలయ సిబ్బందిని నారాయణ ఆదేశించారు. మోడల్‌గా సిద్ధం చేస్తున్న వీఆర్ హైస్కూల్‌లో అడ్మిషన్‌లు కల్పించి, వీఆర్ హైస్కూల్ పునరుద్ధరణ లక్ష్యాన్ని నెరవేరుద్దామన్నారు. పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామన్నారు. విద్యార్థుల కోసం ఎలక్ట్రికల్ బస్సు కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కుక్కల వ్యాక్సినేషన్‌కు 200 రోజుల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కుక్కల బెడద తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2 లక్షల కుక్కలను గుర్తించావున్నారు. రోజుకి వెయ్యి కుక్కలకి స్టెరిలైజేషన్ చేయమని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ, విజేతరెడ్డి, టీడీపీ నెల్లూరు నగర ఇన్‌ఛార్జ్ మావిడాల మధు, పలువురు కార్పొరేటర్లు ఉన్నతాధికారులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కావలి అభివృద్ధికి గ్రంధి అవిశ్రాంతంగా పనిచేశారు : మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు





**కావలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** కావలి అభివృద్ధికి మాజీ మున్సిపల్ ఛైర్మన్, మాజీ ఎఎంసి ఛైర్మన్, ఆర్యవైశ్య రాష్ట్రనేత, టిడిపి కావలి పట్టణ మాజీ అద్యక్షుడు గ్రంధి యానాదిశెట్టి అవిశ్రాంతంగా పనిచేసి కావలి ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసుకున్నారని రాష్ట్ర రెవిన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖామంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిలు కొనియాడారు. కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులోని పొట్టిశ్రీరాములు సెంటర్‌లో గ్రంధి కాంశ్యవిగ్రహాన్ని ఈ నేతలు ఆవిష్కరించారు. కావలి ముసునూరులోని ఎమ్మెల్యే దగుమాటి కార్యాలయంనుండి గ్రంధి యానాదిశెట్టి విగ్రహంవరకు భారీ బైక్‌ర్యాలి నిర్వహించారు. అనంతరం గ్రంధి కుటుంబసభ్యుల మధ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్వంతనిధులతో గ్రంధి యానాదిశెట్టి కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటుచేయడం ఎంతైనా అభినందనీయమని మంత్రులు, ఎమ్మెల్సీలు కొనియాడారు. గ్రంధి చేసిన సేవలను అందరూ కొనియాడారు. గ్రంధికి, ఎమ్మెల్యే దగుమాటికి ఉన్న సంబంధాలను గుర్తుచేశారు. గ్రంధి జీవితం కావలికి అంకితం చేశారన్నారు. ఆయన ఒక విలక్షణమైన రాజకీయనేతగా, అభివృద్ధి ప్రదాతగా కొనియాడబడ్డారన్నారు. గ్రంధి 30 సంవత్సరాలపాటు రాజకీయాల్లో కొనసాగి అందరి మన్నలను పొందారన్నారు. పేదవాడిని అక్కున చేర్చుకుని పేద, బడుగు, బలహీనవర్గాలకోసం తన జీవితాన్ని అర్పించిన వ్యక్తి గ్రంధి యానాదిశెట్టి అని కొనియాడారు. ఆయన లేనిలోటు తెలుగుదేశంపార్టీకి తీరనిదన్నారు. గ్రంధి కాంశ్యవిగ్రహాన్ని పూలమాలలతో పెద్దగా అలంకరించారు. ఆ ప్రాంతం పసుపుమయమైంది. ఫ్లెక్సీలతో నిండిపోయింది. గ్రంధి కుమారుడు గ్రంధి రమేష్‌బాబు, సరిత దంపతులు, గ్రంధి అల్లుళ్ల చలువాది వెంకటేశ్వర్లు, వసుధ దంపతులు, నేరెళ్ల శ్రీనివాసరావు, లావణ్య దంపతులు, పోతుగంటి శ్రీకాంత్, అలేఖ్య దంపతులు, గ్రంధి మనవళ్ళ, మనవరాళ్ళ ధరణి లక్ష్మి, ధీరజ్, అశ్రిత, కనిష్కల సమక్షంలో గ్రంధి విగ్రహావిష్కరణ ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, వైశ్యనేతలతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. గ్రంధి విగ్రహాన్ని పూలమాలలతో ముంచెత్తి నివాళులర్పించారు.

## ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవాలి




**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసుకోవడానికి ముందుకొచ్చేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీల పురోగతి, అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నిర్మించిన ఇళ్ల క్రమబద్ధీకరణ, నీటితీరువా పన్నుల వసూళ్లు, ఉపాధిహామీ, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్, ఎస్టీలకు ఆధార్‌కార్డుల జారీ, పిఎం సూర్యఘర్ యోజన పథకం, ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజల అభిప్రాయాల సేకరణ మొదలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరభ్యంతర భూముల్లో ఇళ్లు 2019, అక్టోబరు 10వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించుకుని ఆర్‌సీసీ స్లాబు లేదా రేకులతో ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు ఆ ఇంటిని క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం అనుమతినిచ్చిందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. మీసేవ, గ్రామ,వార్డు సచివాలయాల్లో క్రమబద్ధీకరణకు అన్ని ఆధారాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరుతో జారీ చేసి రెండేళ్ల తరువాత యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఆక్రమణలదారులు క్రమబద్ధీకరించుకోకపోతే ఆ ఇంటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందన్నారు. ఈ విషయమై గ్రామస్థాయిలో అవగాహన కల్పించి రెగ్యులరేజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి రెగ్యులరైజరేషన్ ప్రక్రియను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు అందించే అర్జీలను సకాలంలో పరిష్కరించా లని, పరిష్కరించిన అర్జీలకు సంబంధించి నూరు శాతం ఆడిట్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతి అర్జీని కూడా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని సూచించారు. అర్జీలు మళ్ళీ మళ్ళీ రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. ఆడిట్ బృందాలు పరిష్కారమైన అర్జీల విషయంలో అధికారులు సక్రమంగా పరిష్కరించారా, లేదా అనే విషయాలను సేకరించి నివేదిక ఇవ్వాలని సూచించారు. భూ వివాదాలను ప్రతి నెల మొదటి శనివారం తాసిల్దారు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కొంత సమయం కేటాయించి పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధిహామీ పనిదినాలను పెంచేందుకు ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ ఏడాది లక్షా 30వేల పనిదినాలు లక్ష్యంగా నిర్ధారించినట్లు చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు ఫీల్డ్‌లో వుండాలన్నారు. వారంలో రెండుమూడుసార్లు ఎంపిడీవోలు ఉపాధి పని ప్రదేశాలను పరిశీలించాలన్నారు. గ్రామాల్లో నీటితీరువా పన్నులను రోజువారీ లెక్కన వసూలు చేయాలన్నారు. రైతులందరూ పన్నులు సకాలంలో చెల్లించేలా నీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ, ప్రాజెక్టు కమిటీల అధ్యక్షుల సహకారం తీసుకోవాలన్నారు. నీటితీరువా చెల్లించిన ప్రాంతాల్లోనే పంట కాలువ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. విఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బంది ఈ విషయమై ప్రత్యేక దృష్టిసారించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో వేసవికాలం దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్కులెన్లు లీకేజీలు లేకుండా మైనర్ రిపేర్లు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. కొత్తగా మోటార్లు అవసరమైన చోట వెంటనే గ్రామపంచాయతీ తీర్మానం మేరకు కొనుగోలు చేయాలని సూచించారు. నీటిట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి ఉపాధిహామీ పథకం పెండిరగ్ బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలన్నారు. వేసవి దృష్ట్యా అన్ని గ్రామ పంచాయతీల్లోని బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో చలివేంద్రాలను ప్రారంభించాలని ఎంపిడివోలను ఆదేశించారు. ఆధార్ కార్డులు లేక ఎటువంటి ప్రభుత్వ రాయితీలు పొందలేకపోతున్న ఎస్‌టిల పట్ల మానవతాదృక్పథంతో వ్యవహరించా లని, వారికి ఆధార్ కార్డులు ఇప్పించడం మన కనీస బాధ్యతగా భావించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను ఎంపిక చేసి ఈ ప్రకియ చేపడుతున్నట్లు చెప్పారు. ఈవారం ముత్తుకూరు, కొడవలూరు మండలాల్లో ఈ ప్రక్రియను చేపడుతున్నట్లు, వచ్చేవారం మనుబోలు, కోవూరు మండలాల్లో చేపట్టనున్నట్లు చెప్పారు. పైలట్ ప్రాజెక్టు మండలాల్లో ఆధార్‌కార్డులు లేని ఎస్‌టిలను సర్వే ఆధారంగా గుర్తించి వారందరికీ ఆధార్‌కార్డులు ఇప్పించేందుకు ఎంపిడివోలు, తహశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 700 సోలార్ యూనిట్లు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఒక్కొక్క సోలార్ యూనిట్ వద్దకు స్థానిక ప్రజలను తీసుకెళ్లి సోలార్ విద్యుత్ వలన కలిగే ప్రయోజనాలను వివరించి, అవగాహన కల్పించాలని విద్యుత్‌శాఖ ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించి ఫోటో ఆధారాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు సంబంధించి ప్రభుత్వం ఐవిఆర్ఎస్ ద్వారా లబ్ధిదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటుందని కలెక్టర్ చెప్పారు. పింఛన్ల పంపిణీ, అన్నక్యాంటీన్లు, రేషన్ పంపిణీ, దీపం గ్యాస్ కనెక్షన్లు, ఆలయాల దర్శనం, విద్యుత్ మొదలైన ప్రభుత్వ సేవలపై ఎప్పటికప్పుడు ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకుంటుందన్నారు. ఈనెల మొదటివారం పింఛన్ల పంపిణీపై జిల్లాలోని లబ్ధిదారుల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలు సేకరించిందని, ఇందులో 84శాతం అధికారులు అవినీతికి పాల్పడలేదని, 15శాతం అవినీతికి పాల్పడినట్లు తెలిపినట్లు చెప్పారు. అలాగే 88శాతం మంది లబ్ధిదారులు తమ ఇంటికి వచ్చి పింఛన్లు ఇచ్చారని, 12 శాతం మంది ఇంటికి వచ్చి ఇవ్వలేదని తెలిపినట్లు చెప్పారు. పింఛన్ పంపిణీ సమయంలో అధికారుల ప్రవర్తన బాగుందని 85శాతం, బాగోలేదని 15శాతం మంది తమ అభిప్రాయాలను ఐవిఆర్ఎస్ ద్వారా తెలిపినట్లు కలెక్టర్ వివరించారు. ఈ ఫీడ్‌బ్యాక్‌లో రిమార్కులు వచ్చిన అధికారులు, సిబ్బంది తమ ప్రవర్తన మార్చుకోవాలని, తాము చేసిన పొరపాటును సరిదిద్దుకుని బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలందరూ సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఆధార్ కార్డులు లేని చిన్న పిల్లలను గుర్తించి వెంటనే కార్డులు ఇప్పించేలా సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. సిటిజన్ ఈకేవైజీ, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియలు వేగవంతం చేయాలన్నారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు రుణాల మంజూరయ్యాయని, దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14వ తేదీ అంబేద్కర్ జయంతినాడు ఓబిఎంఎస్ఎస్ పోర్టల్ ఓపెన్ అవుతుందని కలెక్టర్ వెల్లడిరచారు. 2025 ఎస్‌సి యాక్షన్ ప్లాన్‌ను కలెక్టర్ ప్రకటించారు. జిల్లాకు 1240 యూనిట్లు ఎస్‌సి లబ్ధిదారులకు మంజూరయ్యాయని, మండల, మున్సిపల్ కమిటీల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన ఎస్‌సిలందరూ ఈనెల 14 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్ , జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి , జడ్పీ సిఇవో విద్యారమ, డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్ ఎస్‌ఈలు విజయన్, వెంకటరమణ, అశోక్‌కుమార్, ఐటిడిఎ పివో మల్లికార్జున్‌రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు



**కలువాయి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయిలో వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు నేటి నుండి ఈనెల 14 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రీత్రిదండి చిన్న శ్రీమన్నారయణ రామానుంజ జియ్యర్‌స్వామి వారి మంగళ శాసనములతో నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు నరసయ్యస్వామి తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 9 న అంకురార్పణ,పాళికారాధానం, యాగశాల ప్రమోశం, 10 వ తేదిన ధ్వజారోహణం ,చిన్నవాహన సేవ,సాయింత్రం పెద వాహనసేవ,11 వ తేదిన తిరుచి వాహనం, హనుమంతవాహనసేవ, 12 వ తేదిన తిరిచి వాహనం, కల్పవృక్ష వాహనసేవ, అదే విధంగా సాయింత్రం స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం,13 వ తేదిన తిరిచి వాహనం ( అభిషేకం ),సాయింత్రం గరుడవాహనసేవ,సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం 14 వ తేదిన ద్వజా అవరోహణం, అశ్వవాహనసేవ,చక్రస్నానం,సాయింత్రం పుష్పయాగం,కార్యక్రమాలను నిర్వహించనున్నందున భక్తులు ఈకార్యక్రమంలో పాల్గోని స్వామి వారి కృఫకు పాత్రలు కావాలని స్వామి వారి భక్త బృందం పిలుపునిచ్చారు.

## కలువాయమ్మకు సారె సమర్పణ



**కలువాయి ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ అమ్మవారికి సారె సమర్పణ కార్యక్రమాన్ని స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వ్యవస్థాపకులు నరసయ్యస్వామి విజయలక్ష్మీ దంపతులు వారి కుటుంబసభ్యులు స్వామి వారి భక్త బృందం మంగళవారం వేడుకగా సమర్పించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామ దేవతకు ఆనవాయితీగా ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించిన కార్యక్రమాలలో భాగంగా సారె సమర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా నరసయ్యస్వామి ఇంటి వద్ద నుండి మంగళవాయిద్యాలతో సాంప్రదాయ బద్దంగా మహిళలు పెద్ద ఎత్తున పసుపు కుంకుమ వస్త్రాలతోపాటు అనేక రకాల పూజా సామాగ్రి తీసుకొని దేవస్థానంకు చేరుకొని అమ్మవారికి సమర్పించి పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి అనీల్ కుమార్‌రెడ్డి,నరసయ్యస్వామి భక్త బృందం,నరసయ్యస్వామి దేవస్థానం అర్చకులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## టిడిపి మైనారిటీ నాయకుడు షఫీ ఉల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** టిడిపి మైనారిటీలో కీలక పాత్ర వహిస్తున్న అలాగే మైనారిటీ అభివృద్ధికి కృషి చేస్తున్న అబ్దుల్ షఫీ ఉల్లాకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. మండలంలో మంగళవారం ముస్లిం సోదరులు ఆయన జన్మదిన సందర్భంగా ఆంజనేయ స్వామి కూడలి వద్ద కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ముస్లిం సోదరులతో పాటు వార్డు నెంబర్ మణి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేట పిహెచ్‌సిలో విచారణ



**అనుమసముద్రంపేట,ఏప్రిల్8,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లపై జిల్లా అధికారులు మంగళవారం విచారణ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏఎస్‌పేటలోని ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో కాంట్రాక్ట్ బేసిస్‌లో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న తోట లక్ష్మి అనే మహిళ స్పందనలో చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. తనకు డాక్టర్ సెలవు ఇవ్వడం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్‌కు స్పందన కార్యక్రమం ద్వారా ఫజర్యాదు చేసినట్లు తెలిపారు. దాంతో జెసి ఆదేశాలతో మంగళవారం ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని, జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఒ వి.సుజాత, డిసిహెచ్‌ఎస్ శేషారత్నం , జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎపిఎంఐపి పి.డి.శ్రీనివాసులు విచారణ చేపట్టారు. ఈమేరకు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు , సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఫీల్డ్ సిబ్బంది నుంచి లిఖితపూర్వకంగా పూర్తి వివరాలను సేకరించారు. ఈ నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామని అధికారులు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యుడు మారుబోయిన రాజాలు డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా టీడీపీగూడూరు మండలం కృష్ణారెడ్డిపాలెం సీపీఎం సహాయ కార్యదర్శి ప్రభావతమ్మ, దామవరపు ఏసుదాసుల ఆధ్వర్యంలో ఆ సెంటర్లో సీపీఎం నాయకులు నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యుడు మారుబోయిన రాజాలు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపై మరింత భారాలు మోపుతూ సిలిండర్‌పై రూ.50లు పెంచుతూ పెట్రోల్, డీజిల్ పై రెండు రూపాయలు పెంచుతో అర్ధరాత్రి నిర్ణయం తీసుకుని ఈ రోజు నుంచి అమలు చేయడం జరిగిందని, అయితే పేద ప్రజలు కొనుగోలు శక్తి తగ్గిపోయి మరింత క్షీణించి పోతున్న రోజురోజుకి ఈ విధంగా భారాలు మోపుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది, పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలను ఐక్యం చేసి ఆందోళన చేపడతామని టీపీగూడూరు మండలం కృష్ణారెడ్డిపాలెం సాయి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మోచర్ల రాధయ్య, కందిపాటి రమణమ్మ, ఈదురు జానకి, తన్నీరు శ్రావణి, ఉండ్రాళ్ళ రమ, ఇనమాల ఏసోబు, కటకం శ్రీనివాసులు, నెల్లూరు కాంతమ్మ, ఇనమాల మేరమ్మ, తూర రజిని, ధామరవపు ప్రభావతి, దామవరపు మర్రెన్న, ముత్యాలమ్మ, బల్లి శ్రీశాంత్, అత్యంజయరీ, శకుంతల, ఉండ్రాళ్ళ మల్లమ్మ, తన్నీరు మణి, తన్నీరు నెల్లూరు ముత్యాలమ్మ, తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

## మహిళలకు చీరలు పంపిణీ




**అనంతసాగరం,ఏప్రిల్8,ప్రభాతవార్త:** మండలంలోని పాతాళపల్లిలో మంగళవారం ఆగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్‌మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎన్.జి.ఒ రమణయ్య మాట్లాడుతూ తమ సంస్థ 2007 ఏప్రిల్ 19న స్థాపించామని అప్పటి నుండి ఆగ్నేష్ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. అనంతరం పేద మహిళలకు చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా వెంకటరమణారెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ ఉత్తర కాలువ డైరెక్టర్ నోటి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం2 లక్షలు ఆస్తినష్టం



**సీతారామపురం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన మండలకేంద్రమైన సీతారామపుర ంలోని పోస్టాపీసు కాలనీ నందు సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాలు మేరకు పోస్టాఫీసు కాలనీకి చెందిన గుజ్జుల శ్రీనివాసులు రత్తమ దంపతులు పొట్టకూటి కోసం కూలి పనులు చేసుకోవాడానికి తిరుపతికి ఇటీవలనే వలస వెళ్ళారు. వారి పిల్లలు సోమవారం రాత్రి సమీప బంధువుల ఇంటి వద్ద ఆరు బయట నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి వేళలో ఒక్కసారిగా ఇంట్లో పెద్ద పీలుడు శబ్దం రావడంతో వెళ్ళి చూడగా ఫ్రిజ్ వద్ద విద్యుత్ షార్టు సర్క్యూట్ జరిగి విద్యుత్ తీగల ద్వారా ఇల్లు మొత్తం పూర్తిగా మంటలు అలముకొని ఇంట్లోని వస్తువలన్ని కాలి దగ్గమైయ్యాయి. బందువుల సహాయంతో మంటలు ఆర్పి వేయగా అప్పటికే ఇంట్లోని వస్తువులన్ని దగ్గమై అపారా నష్టం వాటిల్లింది. సుమారు 2 లక్షల మేర ఆస్తినష్టం కలిగినట్లు స్థానికులు తెలిపారు. నిరుపేదలైన బాధిత కుటుంబాన్ని ప్రబుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## పాము కాటుతో వార్డు మెంబర్ మృతి పరామర్శించిన సోమిరెడ్డి



**మనుబోలు ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** మనుబోలు మండలం కొమ్మలపూడి హరిజనవాడలో పాము కాటుకు గురై వార్డు మెంబర్ కుదురు వెంకటరమణమ్మ (40) మృతి చెందింది. పొలం పని నిమిత్తం వెళ్ళి పాము కాటుకు గురికాగా నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లడంతో మార్గం మద్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆమె బౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వెంకటరమణమ్మ మృతి చెందడం చాలా బాధకరమని అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతురాలికి కూతూరు ప్రతిమ కుమారుడు సతీష్ ఉన్నారు. ఈకార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, పి రామకృష్ణయ్య, మస్తాన్‌నాయుడు, ఆదిరెడ్డి,మన్నెమాల బాస్కర్‌రెడ్డి, ఉమారెడ్డి రమేష్ తదితరులు పాల్గోన్నారు.

## వైభవంగా విష్టాలయంలో ఏకాదశి పూజలు



**మనుబోలు ఏఫ్రిల్ 8 ప్రభాతవార్త :** స్థానిక విష్ణు ఆలయంలో కొలువైవున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశం స్వామికి ఏకా దశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళ వారం అర్చకులు హనుమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా పంచామృ తాభిషేకాలను సాంప్రదాయబద్దంగా వేద మంత్రాలతో నిర్వహించి అర్చనల తోపాటు వివిధ రకాల హారతులు నిర్వహిం చారు. స్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించారు. మద్యహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దివంగత దుగ్గన వెంకటరమణయ్య, జ్ఞాపకార్ధం వారి కుమారులు దుగ్గన రమేష్ శరణ్య సురేష్ శారదా దంపతులు ,ఉభయకర్తలుగా వ్యవహారించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్ మద్య గుర్తుతెలియని మహిళ మృతదేహం



**కావలి, ఏప్రిల్08 ప్రభాతవార్త :** కావలి రైల్వేస్టేషన్‌లోని 2, 3 ప్లాట్‌ఫామ్‌ల మద్య గుర్తుతెలియని 35 సంవత్సరాల వయసు కలిగిన మహిళ మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. మృతురాలు చామనఛాయ కలిగి, మెరూన్ రంగుగల నైటి దుస్తులు ధరించి ఉందని రైల్వే ఎస్‌ఐ ఐ.రమాదేవి తెలిపారు. ఎరుపు, గ్రీన్ రంగుగల దుప్పటి మృతురాలి పక్కన ఉందని తెలిపారు. ఈ మహిళ ఆచూకి తెలిసినట్లయితే కావలి రైల్వేపోలీసులకు తెలియచేయాలని ఆమె కోరారు. అయితే, ఈ మృతురాలిది హత్య, లేక ఆత్మహత్య అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

## వేసవి కాలం దొంగలతో జాగ్రత్త : ఎస్సై వీరేంద్రబాబు



**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** వేసవి కాలం వచ్చేసింది.. ఎక్కువగా ఇళ్లల్లో దొంగతనాలు జరిగే అవకాశం ఉందని గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు తెలిపారు. వేసవి కాలంలో ఉకపోత ఎక్కువగా ఉండడంతో ఇళ్లలో నుంచి బయటకి వచ్చి ఆరుబయట లేదా మిద్దెపైన రాత్రిపూట నిద్రించేవారు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారు తమ ఇళ్లలో ఉన్న బీరువాలకు ఇంటి తలుపులకు తాళాలు గట్టిగా వేసి తాళాలు తమతో పాటు తీసుకెళ్లాలని ఎస్సై వీరేంద్రబాబు ఇళ్ళ యజమానులకు సూచించారు. అలాగే వేసవి కాలంలో పోలీసు గస్తీ కూడా ముమ్మరంగా ఉంటుందని ఆయన గ్రామస్తులకు సూచించారు. ఊర్లకు వెళ్లేటప్పుడు విలువైన వస్తువులు, నగదు ఇళ్లల్లో ఉంచకుండా లాకర్లలో భద్రపరుచుకుని వెళ్లాలనిఆయన తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రజలు కూడా ఎప్పుడు అప్రమత్తంగా ఉంటూ గ్రామాలలో కొత్తవారు ఎవరైనా సంచరిస్తూ అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందుకోవాలని ఎస్సై వీరేంద్రబాబు గ్రామస్తులను కోరారు. వేసవి కాలం కావడంతో ఎవరు ఇళ్లల్లో నిద్రించరని తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించి అలాంటి ఇళ్లల్లో దొంగతనాలు చేసేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు కాబట్టి పోలీసులతో పాటూగా జిల్లా యజమానులు కూడా అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించే విధంగా గ్రామస్తులు పోలీసులకు సహకరించాలని ఆయన తోటపల్లిగూడూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను కోరారు. అలాగే పూరి గుడిసెలలో నివాసం ఉన్న వారు వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వేసవి కాలం వచ్చేసింది. కాబట్టి ముఖ్యంగా పూడి గుడిసెలలో నివాసాలు ఉంటున్న వారు ఇళ్లల్లో కట్టెలతో పొయ్యి వెలిగించుకునేవారు అలాగే రాత్రి పూట కిరోసిన్ దీపాలు వెలిగించుకునేవారు చాలా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు. అలాగే గడ్డివాములు వేసుకునే రైతులు ఊరి మధ్యలో గడ్డివాములు వేయకుంగా ఊరికి దూరంగా గడ్డివాములు వేసుకోవాలని, లేదంటే గ్రామాలలో అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉంటుందని ఈ విషయంలో గ్రామాలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ముఖ్యంగా వేసవి కాలంలో దొంగతనాలు అగ్ని ప్రమాదాలు గ్రామాలలో జరగకుండా అరికట్టేందుకు పోలీసులకు గ్రామాలలోని ప్రజలందరూ సహకరించాలని ఎస్సై వీరేంద్రబాబు కోరారు.

## ఉచిత వైద్యశిబిరం



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని డేవిస్‌పేట రాజేంద్రనగర్, జైన్ దేవాలయంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ బ్రహ్మేశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జైన్ దేవాలయంకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు వారం రోజులు పాటు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని అని హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జైన్ దేవాలయం మేనేజ్‌మెంట్ దీపక్ జైన్, ఏఎన్‌ఎం కెరోలిన్, సీహెచ్‌ఓ కమల, హెల్త్ అసిస్టెంట్ మాధవ, దేవాలయం సిబ్బంది బాబు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు దర్శించుకున్న
### దేవాదాయశాఖ అధికారులు



**సంగం ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** సంగం మండలంలోని పలు దేవా లయాలను దేవాదాయ శాఖ అధికారులు దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామా నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండలం లోని ఎస్‌సి,ఎస్‌టి,బిసి, కాలనీలలో ఉన్న 15 దేవాలయాలు అభివృద్ది చేయనున్నట్లు డిఇ శ్రీనివాసులు తెలిపారు. దేవాలయాల అభివృద్దికి రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని మండల టిడిపి అద్యక్షులు గుళ్ళపల్లి శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు.

# చేజర్ల పోలీసులా ... మజాకా...







**ఆత్మకూరు, ఏప్రిల్8,ప్రభాతవార్త:** చేజర్ల పోలీసులా మజాకా ఈ మాట అంటున్నది ఎవరో కాదు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా దర్శనమిస్తున్న రికార్డ్ డాన్స్‌ల పర్వదినాన్ని తిలకిస్తున్న సాదా సీదా జనం. ఇటీవల కాలంలో పోలీసలు మామూళ్ళ మత్తులో జోగుతున్నారని ఆరోపణలు బలంగా విన్పిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఘర్షణకు తావిచ్చే రికార్డ్ డాన్స్‌లు కార్యక్రమాలను పోలీసులు దగ్గరుండి నిర్వహిస్తూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. పత్రికల్లో , సోషల్ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయినప్పటికీ పోలీసుల్లో ఏమాత్రం మార్పు రాకపోగా వీరు సైతం ఆ రికార్డ్ డాన్సు దృశ్యాలను తనివితీరా చూస్తూ ఆనందపరవశులవుతున్నారనడానికి నిదర్శనాలు లేకపోలేదు. దీని మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని కక్షలు, కార్పన్యాలు , ఘర్షణ వాతావరణం తెరలేపే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి శ్రీరామనవమి వేడుకల్లో ఘర్షనకు తావిచ్చే రికార్డ్ డాన్సు కార్య క్రమాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మేధావులు తెలుపుతున్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఈపరిణామాలపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలని ఉంది. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని చేజర్ల మండలం యనమదల గ్రామంలో సోమవారం రాత్రి పోలీసులే దగ్గర ఉండి ఒంటిగంట వరకు రికార్డ్ డాన్సులను తిలకించడం వాటిని చూసినా గ్రామీణులు చేజర్ల పోలీసులా మజాకా అని చర్చించుకోవడం జరిగింది. ఇంత జరుగుతున్నా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించకపోవడం వింతగా ఉందంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. డియస్పీ వివరణ చేజర్ల మండలం యనమదల గ్రామంలో జరిగిన సంఘటనపై 'ప్రభాతవార్త' ఆతకూరు డియస్పీ ఎం.వేణుగోపాల్‌ను వివరణ కోరగా విచారించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించిన పలువురు అధికారులు

**కావలిరూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను మంగళగిరి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమీషనర్ నితిష్ కుమార్ ఐఎఎస్, డైరక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రాహుల్ దేవ్‌శర్మ ఐపియస్‌లు మంగళవారం సందర్శించి స్టేషన్‌యొక్క రికార్డులను పరిశీలించడం జరిగింది.



అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన నవోదయం 2.0 కార్యక్రమం జరుగుతున్నందున దానిగురించి చర్చించడం జరిగింది. నాటుసారా తయారీ, అమ్మ కాలమీద తీసుకోవాల్సిన చర్యలగురించి ఆదేశాలివ్వడం జరిగింది. ఈ సమావేశంలో నెల్లూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ టి.శ్రీనివాసరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అసిస్టెంట్ కమీషనర్ పి.దయాసాగర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఎ.శ్రీనివాసులునాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ జగదీశ్వర్‌రెడ్డి, కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ యస్.శ్రీనివాసులు, సబ్‌ఇన్స్‌పెక్టర్ ఎం.దేవిక, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు

**సైదాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై, మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి కొంత మంది అధికారులు గైర్హాజరయ్యారు. మరికొంత మంది అయితే సమయపాలన పాటించకుండా వారికి నచ్చినట్లు సమా వేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ఆర్ఐ మాత్రమే హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు.



అదే విధంగా పశువైద్యశాఖ, ఇరిగేషన్ శాఖ, ఫారెస్ట్ శాఖ అధికారులు గైర్హాజరు కావడంతో వారిపై మండిపడ్డారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, కలిచేడు గ్రామ సర్పంచ్ సురేష్‌బాబు మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ శాఖకు సబంధించి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, ఆ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొద్దామనుకుంటే వారు గైర్హాజరు కావడం సరైంది కాదని తెలిపారు. ప్రతి సర్వసభ్య సమావేశానికి రెవెన్యూ, పశువైద్యశాఖ గైర్హాజరవుతున్నారని, సమస్యలు ఎవరికి చెప్పాలో తెలియడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా మైనింగ్ మాఫియాకు అనుకూలంగా ఉంటూ పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని, ఆదివారం సెలవు దినం అయినా గాని విధులకు హాజరవుతూ కొన్ని చోట్ల అక్రమ మైనింగ్ చేస్తున్న వారికి కొంత మంది అధికారులు అండగా నిలుస్తున్నారని కలిచేడు సర్పంచ్ సురేష్‌బాబు తెలిపారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఎంపీపీ ఆధ్వర్యంలో తీర్మాణం చేసి చర్యలు తీసుకోవాలని కొంత మంది ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ విషయమై ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి హాజరు కాని మండల స్థాయి అధికారులపై ఎంపీపీ అధ్యక్షతన తీర్మాణం చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు కిట్లు పంపిణీ

**ఉదయగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ప్రాధమిక ఆఒగ్య కేంద్రం ఆశాడే లో భాగంగా వ్యాక్సిన్ రూమ్, ఉదయగిరి నందు ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించడమైంది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎం.శివ కల్పన ఆశా కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.




మాట్లాడుతూ ప్రతి ఆశా కార్యకర్త వేసవి కాలంలో 200 ఓఆర్ఎస్ ప్యాకెట్లు దగ్గర ఉంచుకోవాలని, విలేజ్ హెల్త్ క్లినిక్ నందు 500 ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలని తెలియజేశారు. ఎవరైనా వడదెబ్బకు గురైనచో వారికి ఓఆర్ఎస్ ద్రావణం అందించాలని తెలియజేశారు. ప్రతి ఆశా కార్యకర్త వేసవి కాలంలో పని చేసే ఉపాధి కూలీలు, గొర్ల, పశువుల కాపరులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. ప్రతి ఒక్కరూ 11 గంటల లోపు పని చేసే విధంగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఫైలేరియా కార్యక్రమంలో భాగంగా 18 మంది ఫైలేరియా రోగులకు ఫైలేరియా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. గళ్ళ పాజిటివ్ క్షయ వ్యాధి గ్రస్తులు 18 సంవత్సరాలు నిండిన కాంటాక్ట్ పర్సన్‌లకు సై టీబీ టెస్ట్ డోసు ఇవ్వాలని తెలియజేశారు. ఆశా కార్యకర్తలకు కేటాయించిన ఈ యాప్‌లను అప్‌డేట్ చేసుకోవాలని తెలియజేశారు. ఆశా కార్యకర్తలు వారి పరిధిలోని అందరూ అర్హులైన దంపతులను అప్‌డేట్ చేసుకోవాలని తెలియజేశారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి ప్రతి గర్భవతికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. గర్భవతులు, బాలింతలు, కౌమార బాలికలకు అందించాల్సిన పోషకాహారం గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ శివకుమారి, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకట సుబ్బయ్య, పర్యవేక్షకులు చెన్నయ్య, అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార పక్షోత్సవాలు



**వింజమూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** వింజమూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని మండలాలలో పోషకా హార పక్షోత్సవాలు విధిగా నిర్వహిం చా లని సీడీపీఓ పద్మజా కుమారి తెలి పారు. మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సూపర్‌వైజర్లు కార్యక ర్తలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల వారీగా పోషకాహార పక్షోత్సవాలను విధిగా నిర్వహించాలని ఆదేశించా ర న్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పక్షోత్సవాలు తల్లి పిల్ల ఆరోగ్య సంరక్షణ కొరకు చేపట్టడం జరుగు తుందని తెలిపారు. ముఖ్యంగా మొదటి 1000 రోజుల సంరక్షణ కార్యక్రమాలు గర్భవతి నుండి పిల్లలను రెండవ సంవత్సరం వచ్చేవరకు సంరక్షణ చేపట్టడం లబ్దిదారులు స్వయంగా పోషణ ట్రాకర్ యాప్ నందు నమోదు చేసుకునే విధానం బలహీనమైన బరువు తక్కువ పిల్లల సంరక్షణ వంతమైన పిల్లల్లో ఆరోగ్య వంతమైన జీవనశైలి మొదలగు అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సూపర్‌వైజర్లు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో చైత్ర మాస మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వ ర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.



## పది ఏకరాల గడ్డి వామి దగ్ధం

**బుచ్చి ఏప్రిల్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని దుర్గా నగర్‌లో గడ్డివామి దగ్గమైంది. సంపత్ మురళీ అనే పాడి రైతు గెదెల కోసం పది ఏకరాల గడ్డివామి దగ్ధమైంది.దీంతో అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటల్ని అదుపు చేశారు. సుమారు లక్షరూపాయాలు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని రైతు సంపత్ విజ్ఞప్తి చేశారు.



## దంచి కొడుతున్న ఎండలు.. ప్రభుత్వం కీలక నీర్ణయం

**కోవూరు, ఏప్రిల్ 8 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎండలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల విద్యార్థుల్లో డీ హైడ్రేషన్ ముప్పును తగ్గించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్ బెల్స్ మోగించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతి రోజూ మూడు సార్లు వాటర్ బెల్స్ మోగించాలని, మంచినీరు తాగేందుకు విద్యార్థులకు ఐదు నిమిషాలు చొప్పున మూడుసార్లు విరామం ఇవ్వాలని ఆదేశాల్లో పేర్కొంది.



సూర్యుడు ప్రతాపానికి మధ్యాహ్న వేళ బయటకు రావాలంటే జనం బయపడిపోతున్నారు. రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలు, వేడిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏపీలో ఒంటిపూట బడులు జరుగుతున్నాయి. ఏప్రిల్ 23వ తేది వరకు పాఠశాలలు కొనసాగనున్నాయి. ఆ తర్వాత వేసవి సెలవులు మొదలు కానున్నాయి. ఈ నేపథ్యంలోనే పాఠశాలలకు వచ్చే చిన్నారులు డీ హైడ్రేషన్‌కు గురి కాకుండా ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి జిల్లాలోని విద్యాశాఖకు అక్కడి నుంచి మండల విద్యాశాఖకు ఆదేశాలు అందాయి. ప్రతిరోజూ ఉదయం 8.45, 10.50, 11.50 గంటలకు మూడుసార్లు గంట కొట్టాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ మూడుసార్లు ఐదు నిమిషాలు చొప్పున మంచినీరు తాగేందుకు విద్యార్థులకు బ్రేక్ ఇవ్వనున్నట్లు కోవూరు మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ పేర్కొన్నారు. ఈ ఆదేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో పాటించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## ఆయకట్టు విస్తీర్ణంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కోవూరు, ఏప్రిల్8ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయకట్టు విస్తీర్ణంపై సంబంధిత గ్రామాల్లోని వీఆర్వోలు ప్రత్యేక దృష్టి సారించి విస్తీర్ణం పారదర్శకంగా ఉండేలా తగు చొరవ తీసుకోవాలని కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా మండలంలో 2000 పైగా ఈకేవైసీ కార్డుదారులు చేయించుకోవాల్సిన పరిస్తితి ఉందని, వీటిపై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా నీటి తీరువా వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముక్యంగా ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడా కూడా ఈ వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తే పరిస్థితి ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్‌డేకు వచ్చే అర్జీల పరిష్కారంపై ఆయా గ్రామాలకు సంబంధించి రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో డిప్యూటీ తహసీల్దార్ నాజర్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కోవూరు, ఏప్రిల్8ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ కార్యకర్తలు ఏప్రిల్ 8 నుంచి 22 వరకు నిర్వహించే పౌష్టికాహార పక్షోత్సవాలపై ప్రత్యేక దృష్టి సారించి పౌష్టికాహారంపై బాలింతలు, గర్భవతులకు మరింత అవగాహన పెంచేలా తగు చొరవ తీసుకోవాలని సీడీపీవో జ్యోతి అన్నారు.



కోవూరులోని ఐసీడీఎసన ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం పౌష్టికాహారం పక్షోత్సవాల ప్రారంభం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భవతి వెయ్యి రోజుల గర్భస్థ దశ నుంచి రెండు సంవత్సరాల వరకు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా చూడాలన్నారు. అదేవిధంగా లబ్దిదారులు స్వయంగా తామంతట తామే పోషణ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానం పట్ల తగు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలను నిర్వహించడం వలన తద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కల్పించేలా ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త దృష్టి పెట్టాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, ప్రసన్న,శకుంతల,ఉమా, ప్రమీలా,సుమిత్ర, పద్మావతి,రమణి, నాగభూషణమ్మలు ఉన్నారు.

## నేను సర్పంచ్ కన్నా ముందు.... రైతు బిడ్డను

## పెనుబల్లి సర్పంచ్ పెంచలయ్య

**బుచ్చి ఏప్రిల్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో వాటర్ స్కీం మోటార్ కాలిపోయింది. వెంటనే స్పందించిన సర్పంచ్ ఓడా పెంచలయ్య కార్మికులు దొరకకపోయినా గ్రామస్తులు విజయ్‌కుమార్‌రెడ్డి, హర్ష వర్ద న్‌రెడ్డి, ఒలేటి సుబ్బయ్య సహకారంతో ఆరోజుకరోజు మోటార్ బిగించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెంచలయ్య మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఏ గ్రామంలో త్రాగునీటి సమస్య రాకూడదని మాకు సూచించారని ఆమె ఆదేశాను సారం కాలిపోయిన మోటార్ వెంటనే బిగించామని చెప్పారు.అయితే ఆ సమయంలో కార్మికులు లేక పోవడంతో మేము కూడా రైతు బిడ్డలమే మాకు కష్టం తెలుసు మేమే మోటార్ బిగించేందుకు కర్రలు భుజనా వేసుకొని బిగించి త్రాగునీటిని అందిం చామని చెప్పారు.



## పెట్రోల్ పట్టుకుని ఇద్దరు వ్యక్తులు పరార్

**తోటపల్లిగూడూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని తోటపల్లిగూడూరులో ఉన్న పెట్రోల్ బంకులో మంగళవారం ఇద్దరు వ్యక్తులు బైక్‌పై పెట్రోల్ పట్టించుకునేందుకు వచ్చారు. బంకులో పెట్రోల్ పట్టించుకుని కత్తులు చూపించి డబ్బులు ఇవ్వకుండా అక్కడ నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న పెట్రోల్ బంకు యజమాని తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్‌లో పెట్రోల్ పట్టించుకుని పరారైన ఈదురు రామయ్య అలియాస్ సింహాద్రి బాలసుబ్రహ్మణ్యం అలియాస్ బాలులపై పెట్రోల్ బంకు యజమాని మంగళవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు గాలింపు చర్యలు చేపట్టగా ముద్దాయిలు మాచర్లవారిపాలెం లేఅవుట్‌లో ఉన్నారని తెలుసుకున్న ఎస్సై వారిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించి కేసు నమోదు చేసి జైలుకు తరలించారు.

## గర్భవతులకు బాలింతలకు అవగాహన



కొడవలూరు, విడవలూరు, ఏప్రి ల్ 8, ప్రభాతవార్త: మండలం లోని వెంకన్న పురం అంగన్వాడి కేంద్రంలో 7వ పౌష్టికాహార పక్షో త్సవం కార్యక్రమం సూపర్వైజర్ ఎస్ నిర్మల ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8వ తేదీ నుండి 22 వరకు పౌష్టికాహార కార్యక్రమాలు జరుగుతాయి. దాల్చినప్పటి నుండి వెయ్యి రోజులు సంరక్షణగా ఉండడమే కాకుండా అంగన్వాడి నుండి పౌష్టికాహారాన్ని గర్భవతులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా బిడ్డకు ముర్రిపాలు ఎంతో శ్రేష్టకరమని తద్వార బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు ఆకుకూరలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు రవణమ్మ, స్వర్ణలత, జయశ్రీ, మాధవి, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే తెలుగుదేశంపార్టీకి బలం : ఎమ్మెల్యే

**ఉదయగిరి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని దాసరపల్లి గ్రామ పంచాయతీలలో టీడీపీ సభ్యత్వం కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఉదయగిరి మండలం దాసరపల్లి గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్ సయ్యద్ జమృద్ జాఫర్ మొహిద్దిన్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం కార్డులో పంపిణీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం బలగమని దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమని ఏ పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇస్తుందని కార్యకర్త మనోభావాలను అభిప్రాయాలను గురించి ఆలోచించి ఒకే ఒక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మాజీ సర్పంచ్ జామృద్ జాఫర్ మొహిద్దిన్ తెలిపారు.



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మహిళలు యువతి యువకులు ఎవ్వరు కూడా నష్టపోకూడదని పార్టీ కోసం పని చేసిన టీడీపీ కుటుంబ సభ్యుల బాగు కోసం పార్టీ సభ్యత్వ నమోదు పక్రియను ప్రవేశపెట్టారని తెలిపారు. పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తలు అభిమానులు మహిళలు యువతీ యువకులు ఎవరి కుటుంబాలలో అయినా ప్రమాదవశాత్తు మరణించిన, సాధారణ మరణాలు సంభవించిన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మృతి చెందిన కుటుంబాలకు ప్రమాదంలో మరణిస్తే 5 లక్షల రూపాయలను, సాధారణ మరణాలు సంభవించిన వారికి రూ.2లక్షలు నగదును ఆర్థిక సహాయంగా అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సయ్యద్ జామృద్ జాఫర్, మొహిద్దిన్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషన్‌పక్వాడా పక్షోత్సవాలు : సిడిపిఒ సునీలత



**ఆత్మకూరు,ఏప్రిల్8,ప్రభాతవార్త:** చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించాలని ఆత్మకూరు ఐసి డిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి.సు నీలత పిలుపునిచ్చారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆత్మకూరు ఐ సిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో పోషణ్‌పక్వాడా కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పోషన్ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సిడిపిఒ సునీలత మాట్లాడుతూ పోషన్‌పక్వాడాలో 7వ పౌష్టికాహార పక్షోత్సవాన్ని ఏప్రిల్ 8నుండి22వ తేదీ వరకు 15రోజుల పాటు ప్రజలకు 1000రోజుల సంరక్షణా కార్యక్రమం గురించి వివరించారు. ఈసందర్భంగా నాలుగు అంశాలపై అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈసందర్భంగా గర్భవతులకు, చిన్నారులకు 1000రోజుల సంరక్షణా కార్యక్రమం గురించి ఆయా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గర్భవతి తానే సొంతంగా పోషణా ట్రాకర్ యాప్‌లో నమోదు చేసుకోవాలని, కమ్యునిటీ ఆధారిత నిర్వహణలో భాగంగా పోషకాహార లోపాన్ని నివారించడం, పిల్లల్లో ఊబకాయం తగ్గించడానికి ఆరోగ్య కరమైన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని , పౌష్టికాహార ప్రాముఖ్యతను, వాటి విధివిధాలను సంబంధిత శాఖల సమన్వయంతో ఈ పక్షోత్సవాలను అందరికి అవగాహనా కలిగేలా చూడాలన్నారు. చిన్నా రుల్లో పోషకాహార లోపంతో ఉన్న బరువుతక్కువ పిల్లలను గుర్తించి వారు అదనపు ఆహారాన్ని తీసుకునే విధానాన్ని గృహ సందర్శనల ద్వారా తల్లులకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమాలను 15రోజులపాటు ఒక్కో రోజు ఒక్కో అంశం గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజలకు అవ గాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎం.కె.నారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, విజయలక్ష్మి,కస్తూరి, పద్మావతి, రమాదేవి, సురేఖ , కార్యాలయ సిబ్బంది మహాలక్ష్మి, కరీమా, రమేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమనీయంగా సీతారాముల కళ్యాణోత్సవం



**వింజమూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్‌ఎస్‌టీ కాలనీ నందు వేంచేసియున్న శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవం కమనీయంగా జరిగింది. ఆలయ ధర్మకర్త ఇండ్ల పెంచలయ్య ఆ ధ్వర్యంలో అర్చకులు నవీన్ స్వామి ఈ కార్యక్రమాలను జరిపించారు. ముం దుగా స్వామివారికి ప్రత్యేక అభిషే కము లు పూజా కార్యక్రమాలు జరిపిం చారు. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు స్వామివారికి కళ్యాణో త్సవాన్ని జరిపించారు. జగద్రక్షకు డైన శ్రీరామచంద్రుని కళ్యాణోత్సవాన్ని జరిపించుకోవడం ఈ కాలానికి శుభప్రదమని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో కాలనీ వాసులు సర్వశుభాలతో వెలసిల్లాలని ఆశీస్సులు అందించారు. శాస్త్రవిధిన కళ్యాణ తంతును నిర్వహించారు. స్వామివారిచే మంగళసూత్ర ధారణ గావించి ముత్యాల తలంబ్రాలు పోశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని కనులారా తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి పునీతులయ్యారు. మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు కళ్యాణోత్సవానికి హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదములు స్వీకరించారు. అల్లూరు వాణి, శ్రీనివాసులు, రత్నయ్య, జయమ్మ, ఎంపీ టీసీ సభ్యురాలు యాకసిరి భవాని, హరికృష్ణ, అల్లూరి శ్రీను, సు జాత, ఇతర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దంత సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి




**కోవూరు, ఏప్రిల్8ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం దంత సం రక్షణపైఅవగాహన ర్యాలీ నిర్వహించారు. దంత వైద్యులు డాక్టర్ జ్యోతి ప్రభమాట్లా డుతూ ప్రతి ఒక్క రూ ఉదయం నిద్ర లేవ గానే నోటిని పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా ప్రతి రోజూ ఉదయం, సాయం త్రం బ్రష్ చేయాలన్నారు. నోటి ఆరోగ్యమే దేహ ఆరోగ్యమని , దీనిని దృష్టిలో పెట్టుకుని దంత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా గుట్కా,పాన్, పొగాకు వంటివి వాడడం వలన మానవుని శరీరంలో అనేక భాగాలు ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరంజన్‌లు పలు సూచనలు చేశారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్లు, ఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు ఉన్నారు.

## ఉలవపాడులో గ్రామసభ

**ఉలవపాడు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** ఉలవపాడు సచివాలయం-3లో తహశీల్దార్ టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభలో ఏడు అర్జీలు ప్రజల నుంచి వచ్చాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల పరిధిలోని రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభలో తమ దృష్టికి తెస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్, వీఆర్వో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాళివాహనంపైన కోదండరాముడు



**బుచ్చి ఏప్రిల్ 8 ప్రభాతవార్త** మండలకేంద్రమైన బుచ్చి రెడ్డిపాళెంలోని కోనేటిమిట్టలోని సీతాలక్ష్మణసమేతుడైన కోదండరామస్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం యాళివాహనంపై స్వామి వారి ఉత్సవం కన్నులపండుగగా జరిగింది.స్వామి వారు గ్రామోత్సవంలో యాళివాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.స్వామివారిని గజమాలలతో అలంకరించారు.భక్తులు స్వామి వారిని చూసి పరవశించారు. ఆలయవ్యవస్థాప ధర్మకర్త దోడ్ల మురళీకృష్ణారెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. కార్యక్రమంలో బెజవాడ నరేష్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చెన్నకేశవస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### - మొదటి రోజున అంకురార్పణ కార్యక్రమం



**వింజమూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** వింజమూరు ఎర్రబెల్లి పాలెం గ్రామంలో వెలిసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజున మంగళవారం అంకురార్పణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు గణపం సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలుప్రారంభించారు. అంకురార్పణ సందర్భంగా ముందుగా పుట్ట మట్టిని తీసుకుని ఆలయాన్ని చేరుకున్నారు. తదుపరి కుమ్మరి వారి ఇంటికివెళ్లి మట్టి కుండలు తీసుకుని వచ్చి ఆ కుండలలో పుట్ట మట్టిని నింపి దానిపై నవధాన్యా లను చల్లేరు ముందుగా గణపతి పూజ విశ్వ క్సేన పూజ పుణ్యాహావచనం తదితర కార్యక్రమాలను జరిపిం చారు. యాగశాల ప్రవేశం చేసి హోమాలను జరిపించారు.యాగ్నిక స్వామి సునీల్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు రంగనాథ ఆచార్యులు కార్యక్రమాలను జరిపించారు. తీర్థప్రసాదాలు వితరణగావించారు. భక్తులు అధిక సంఖ్య లో హాజరై స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త గణపం సుద ర్శన్‌రెడ్డి పర్యవేక్షించారు.

## ఇన్ని అక్రమ కేసులుతో వేధించడం కంటే ఉరిశిక్ష విధించండి

### - కూటమి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఫైర్




**నెల్లూరురూరల్,ఏప్రిల్ 8, ప్రభాత వార్త** వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా అధ్య క్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసుల విషయంలో పో లీసులు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం గా వివరిస్తున్నారు. ఎమ్మెల్సీ నెల్లూరు నగర ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నగర నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి విషయంలో పోలీసులు రోజుకు అక్రమ కేసు బనాయించి.. ఇష్టా రీతిలో వ్యవహరిస్తుండడం దుర్మార్గమన్నారు. మరోపక్క టిడిపి నేతలు గోవర్ధన్ రెడ్డి పారిపోయారని.విదేశాలకు వెళ్లుంటారని ఏవేవో అసత్య ప్రచారాలు ప్రచారం చేస్తూన్నారని మండిపడ్డారు. ఇలా మాట్లాడుతున్న టిడిపి నేతలు..ప్రభుత్వం చేతుల్లోనే ఉంది.. కావాలంటే విచారణ జరుపుకోవచ్చు కానీ ఇలాంటి.. అసత్య ఆరోపణలు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధించిన బెయిల్ ఉత్తర్వు లు. .రావడానికి కొంత ఆలస్యం జరిగే అవకాశం ఉన్నందున.. ఆయన న్యాయ సంప్రదింపులకు అందుబా టులో ఉండేందుకే.. కొంత సమయం తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ గా, రెండుసార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా గోవర్ధన్ రెడ్డి రాజకీయాల్లో ప్రజలకు విశేష సేవలు అందించిన వ్యక్తి అని గుర్తుచేశారు. అక్రమ మైనింగ్ కేసులో.. గోవర్ధన్ రెడ్డి ఎలాంటి విచారణకైనా సిద్ధమని.. పారిపోయే నైజం ఆయనది కాదన్నారు. ఈరోజు టిడిపి నాయకులు వ్యవహరిస్తున్న తీరు.చీకటి రోజులను గుర్తుకు తెస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలా ప్రతిపక్ష నేతలపై.. ఎవరో ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా.. కేసులు నమోదు చేసే సంస్కృతి ఎక్కడా లేదన్నారు . న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసు వ్యవస్థే.. ఇలా అక్రమ కేసులు బనాయిస్తూ. ఉంటే ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పై రుస్తుమ్ మైన్స్‌లో అనుమతులు లేకుండా నాలుగు నెలల పాటు తన అనుచరుల ద్వారా ఇల్లీగల్ మైనింగ్ జరిపారు అనే అభియోగం మోపి పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు. ఎవరో ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా.. కాకాణి గోవర్ధన్ రెడ్డి పైన పోలీసులు అక్రమ కేసు నమోదు చేసే సంస్కృతి ఎక్కడ లేదన్నారు. టిడిపి రాజకీయ కక్ష సాధింపు.. చర్యలో భాగంగా ఇలా కేసులు నమోదు చేసే సంస్కృతికి తెరలేపిందన్నారు. అధికార పార్టీ నేతలు.. చెప్పిందానికి పోలీసులు ఊకొడుతున్నారే తప్ప.. ఎక్కడ నిష్పక్షపాతంగా.. వ్యవహరించడం లేదని ఆరోపించారు. ఇలా ఉంటే రేపు పోలీసు వ్యవస్థ ద్వారా.. ప్రజలకు ఏమి న్యాయం జరుగుతుందని.. ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే మైన్స్‌లోపేలుడు పదార్థాలు..దొరికాయన్న.. అభి యోగం పై మరో కేసు.. దళితులను దూషించారని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు.. ఇలా ఇష్టా రీతిలో పోలీసులు కాకాని గారి పై అక్రమ కేసులు నమోదు చేస్తూ అధికార పార్టీకి.. పోలీసులు తొత్తుగా వ్యవ హరిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తల పై. అక్రమ కేసులు నమోదు చేసి.. సమాజంలో వారిని అవహేళన చేయడమే.. లక్ష్యమన్నట్టుగా టిడిపి నేతలు వ్యవహరిస్తున్న తీరు దారుణం అన్నారు. గతంలో టిడిపి నేతలు ఈ మైన్స్ విషయంలో.. అక్రమ మైనింగ్ జరుగుతుందని ఆరోపించిన సమయంలో.. స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీనిపై విచారణకు ఆదేశించారాని తెలిపారు. విచారణలో అధికారులు.. ఇక్కడ ఎలాంటి అక్రమ మైనింగ్ జరగడంలేదని.. క్లీన్ చిట్ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. అయినప్పటికీ అవేమీ.. పట్టవన్నట్లు.. ఈ మైన్స్ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి.. వారి ద్వారా తప్పుడు వాంగ్మూలం నమోదు చేయించి.. కాకాని గోవర్ధన్ రెడ్డి గారి పేరును ఎఫ్ఐఆర్ అడ్డగోలుగా నమోదు చేశారని ఆరోపించారు.ఈరోజు గోవర్ధన్‌రెడ్డి పై..కేవలం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి.. ఇబ్బంది పెట్టాలన్న.. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అక్రమ కేసులు నమోదు అవు తున్నాయని ఆరోపించారు. ఇలా పోలీసులు నమోదు చేస్తున్న కేసులు.. చూస్తూ ప్రజలు.. ముక్కున వేలేసు కుంటున్నారని.. ఈ విధంగా కూడా కేసులు నమోదు చేస్తారా అని.. ప్రజలు ప్రభుత్వాన్ని అసహ్యం చుకుంటున్న పరిస్థితి వచ్చిందన్నారు. ఇదేవిధంగా రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. వ్యవహరిస్తే.. నెల్లూరు జిల్లాలో ఇప్పుడున్న 10 మంది ఎమ్మెల్యేల్లో.. ఏ ఒక్క ఎమ్మెల్యే అయినా బయట తిరగ్గలడా అని ప్రశ్నిం చారు. రేపు మా ప్రభుత్వం.. వచ్చినప్పుడు ఇలాంటి కేసులే మేము నమోదు చేస్తే.. ఒక్కరు కూడా తప్పిం చుకోగలరా అని టిడిపి నేతలను హెచ్చరించారు.

## కావలిని ఆకర్షించిన మలిశెట్టి భారీ కటౌట్



**కావలి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రెండవసారి ఎమ్మెల్సీగా ఎంపికైన బీద రవిచంద్రకు ఎమ్మెల్యే దగుమాటి వెం కటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలిలో జరుగుతున్న పౌరసన్మానం సందర్భంగా మంగళవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎఎంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు రూపొందించిన భారీ కటౌట్ కావలిని ఎంతగానో ఆకట్టుకుంది. కావలి పట్టణ ఆర్అండ్‌బి బంగ్లాకు ఎదురుగా మాగుంట పార్వతమ్మ ట్రంకురోడ్డులో క్రేన్ సహాయంతో రోడ్డుపై ఎమ్మెల్సీ బీద రవిచంద్ర కటౌట్‌ను కొత్తదనంతో రూపొందించి మలిశెట్టి అందరి మన్నలను పొందారు. యువగళం నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా కావలి ఓవర్‌బ్రిడ్జి సెంటర్‌లో ఆనాడు ఏర్పాటుచేసిన భారీస్వాగత కటౌట్ కూడా చర్చకు తావిచ్చింది.

సాక్షాత్తు నారా లోకేష్ ఆ కటౌట్ వద్ద నిలబడి ఫోటో తీయించుకోవడం ఆ నాటి ప్రత్యేకతకు దర్పణంగా నిలిచింది. యువగళం పాదయాత్రకు పబ్లిసిటి ఇన్‌చార్జిగా పనిచేసి కటౌట్‌లు సరికొత్త హంగులతో డిజైన్‌చేసి ఏర్పాటుచేసి మలిశెట్టి ప్రత్యేకతను చాటిచెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల ప్రశంసలు అందుకున్నారు. కావలిలో ఇటీవల కాలంలో భారీస్థాయిలో వినూత్నరీతిలో కటౌట్లు ఏర్పాటుచేసి డటీజ్ మలిశెట్టి అంటూ కొనియాడబడుతున్నారు. టిడిపి అగ్రనేతల మన్నలను కూడా మలిశెట్టి అందుకున్నారు.

## అభివృద్ధి పనులపై సర్వసభ్య సమావేశం

### - అధికారుల తీరుపై ప్రజాప్రతినిధులు మండిపాటు



**సైదాపురం, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ అధ్యక్షతన మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై మంగళశారం మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ శాఖకు సంబంధించి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలపై మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి వివరించారు. అనంతరం హౌసింగ్, హార్టికల్చర్, ఎన్ఆర్ఈ జీఎస్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించి అధికారులు అభివృద్ధి పనులపై వివరించారు. అయితే ఈ సర్వసభ్య సమావేశానికి రెవెన్యూ, పశువైద్య శాఖ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజాప్రతినిధులు వారిపై అసహనం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సైన్స్ సెంటర్ అభివృధికి 70 వేల నగదుని కలెక్టర్ అందించిన అపస్మా నాయకులు



**నెల్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** కలెక్టరేట్ ఈరోజు జిల్లా అపస్మా ఆధ్వర్యంలో జిల్లా సైన్సు సెంటర్ అభివృద్ధి కోసం సభ్యులందరూ కలిసి 70,000 వేల చెక్కును జిల్లా కలెక్టర్ ఓఆనంద్ కి ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆపస్మా జిల్లా అధ్యక్షులు నేల నూతల శ్రీధర్ మాట్లాడుతూ గతంలో కలెక్టర్ సూచనల మేరకు సైన్స్ సెంటర్లు కు వచ్చే విద్యార్థులు కూర్చోడానికి 87వేల విలువచ్చేసే 23 సిమెంట్ బెంచిలని అపస్మా గ్రూప్ ఆఫ్ స్కూల్ ఆధ్వర్యంలో బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే విద్యాహక్కు చట్టం ద్వారా 25 శాతం పేద విద్యార్థులను ప్రవేట్ పాఠశాలలో చదివించాలని నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం తెలిపిందని, దీనిని అనుసరిస్తూ విద్యార్థులను ఉచితంగా విద్యను అందిచడం జరిగిందన్నారు. ఐతే విద్యార్థికి గ్రామీణ ప్రాంతంలో 6000/, పట్టణ ప్రాంతంలో 8000/ రూపాయలు ఇస్తామని ప్రభుత్వం తెలుపగా నాలుగు సంవత్సరాలైనా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దీనిని పరిష్కారించాలని కలెక్టర్ ని కోరడం జరిగిందనానరు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటాద్రి, ట్రెజరర్ పి వీ కృష్ణారావు, సిటీ ట్రెజరర్ అభిషేక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాజా బాలాజీ రావు, సైన్స్ సెంటర్ ఇంచార్జ్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ శంఖర్ త్వరగా కోలుకోవాలంటూ జనసేన నేతల ప్రత్యేకపూజలు




**నెల్లూరు, ఎప్రిల్ 8 ప్రభాతవార్త** విద్య జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సియం కొణిదల పవన్ కళ్యాణ్ రెండవ కుమారుడు మార్క్‌శంకర్ త్వరగా కోలుకోవాలని, మొ దటి కొడుకు అకిరానందన్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంగళవారం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నెల్లూరు నగర పరిశీలకులు గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక చిల్డ్రన్స్ పార్క్ దగ్గరలోని ఆంజనేయ స్వామి ఆలయంలో 101 టెంకాయలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతూ తన బిడ్డకి ప్రమాదం జరిగినా,గిరిజనుల బిడ్డల కోసం, ఇచ్చిన మాట కోసం తమ అధినేత పవన్ కళ్యాణ్ ముందుకు సాగరని, తండ్రిగా బాధపడుతున్నా,నాయకుడిగా అడుగు వెనకడుగువేయకుండా'అడవి తల్లి బాట' కార్యక్రమం ద్వారా,2018లో ఇచ్చిన మాటను 2025లో పవన్ నిలబెట్టు కున్నాడ నారు. కోట్లాడిమంది కలలు నెరవేర్చేందుకు వచ్చిన తమ నాయకుడి కుటుంబం వారి బిడ్డలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. కొడుకు ప్రమాదవశాత్తు గాయాలతో హాస్పిటల్లో ఉన్నా పర్యటన అర్థాంతరంగా ముగించుకొని వెళ్లకుండా, కార్యక్రమం పూర్తిగా అయ్యాకే వెళ్తానని చెప్పే బాధ్యత, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉన్న ప్రజా నాయకుడు తమ అధినేత అని కొనియాడారు. అనంతరం స్వామివారికి101 టెంకాయలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, చిరంజీవి యువత అధ్యక్షులు సురేష్, జనసేన నాయకులు బెల్లపు సుధా మాధవ్, మనోజ్,పవన్ కుమార్ యాదవ్,రాజేష్, శ్రీనివాస్ ముదిరాజ్, గుడి హరి రెడ్డి,నరహరి, యాసిన్,వెంకటరమణ, జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హరి,గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్‌తో బిల్లులు చెల్లించవచ్చు

### - నగరం వరకే పరిమితం



**నెల్లూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త-వైద్యం** మీ కరెంట్ బిల్లులోని క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజియన్ తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల చెల్లింపులను సరళతరం చేయాలనే ఉద్దేశంతో క్యూఆర్ కోడ్‌ను నెల్లూరు టౌన్‌లో అందుబాటులోకి వచ్చిందని, త్వరలో జిల్లా అంత వస్తుందన్నారు. బిల్లులను చెల్లించేందుకు కొందరు వసూళ్ల కేంద్రాలకు వెళ్తుండగా మరికొందరు ఆన్‌లైన్ విధానాన్ని ఆశ్రయిస్తున్నారు.ఈ క్రమంలో డిజిటల్ చెల్లింపులు జరిపే వినియోగదారులు కొంత కాలంగా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఫోన్‌పే, గగుల్ పే, పేటియంల ద్వారా జమ చేసే పక్రియను నిలిపివేసి, ఏపీఎస్పీడీసీఎల్‌యాప్ సంస్థ ప్రవేశపెట్టింది.ఇది కూడా వినియోగదారులకు కష్టత రమైనది. ఫలితంగా చెల్లింపులలో జాప్యం జరుగుతుందన్నారు. ఈ తరుణంలో ఏపీఎస్పీడీసీఎల్ ఇబ్బందు లకు చెక్ పెట్టేందుకు క్యూఆర్ కోడ్‌ను నెల్లూరు టౌన్ విద్యుత్ వినియోగదారుల వరకు అందుబాటులోకి తీసుకొని వచ్చిందని తెలిపారు. మీకు ఇచ్చే బిల్లులో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌ను ఫోన్‌పే,గూగుల్ పే ద్వారా స్కాన్ చేసి నగదును చెల్లించే అవకాశం కల్పించాలని తెలిపారు. బకాయిలు లేని వారికే ఈ తరహా బిల్లు ప్రస్తుతానికి జారీ అవుతుందన్నారు. పరిమితికి మించి విద్యుత్ లోడ్ వాడకంతో తరచూ గృహ వినియోగదారులు ఓల్టేజి సమస్యలతో సతమతమవుతున్నారు. తక్కువ లోడ్‌తో కనెక్షన్ తీసుకొని అధిక సంఖ్యలో విద్యుత్ ఉపకరణాల వినియోగం వల్ల లోడ్ పెరిగే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం క్రమబద్ధీకరణకు గతంలో చెల్లిస్తున్న ధరలో సగం రాయితీ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. 50 శాతం రాయితీ క్రమబద్ధీకరణకు జూన్ 30 వరకు గడువు ఉంది. రాయితీ ధరపై లోడ్‌ను క్రమబద్ధీకరించుకోండి. మీ సేవ కేంద్రాలతో పాటు విద్యుత్ శాఖ వెబ్‌సైట్‌లో నేరుగా చెల్లించవ్చని ఆయన వివరించారు. పెండింగ్ వ్యవసాయ సర్వీసులను వెంటనే మంజూరు చేయాలి. ఇప్పుడు పూర్తి స్థా యిలో పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెంటనే పనులు ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మత్తులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే మార్పుచేసి అందించాలన్నారు.అధికలోడ్ ఉన్న ప్రాం తాల్లో ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ పెంచాలని అధికారులకు సూచించారు. విద్యుత్ వినియోగదారుల ఫోన్లకు వెం టనే స్పందించాలి. 24 గంటలు అలెర్ట్ ఉండాలని సిబ్బందికితెలిపారు.విద్యుత్ సమస్యలపై వినియోగ దా రుల నుంచిఎప్పుడు ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.

## అశ్వవాహనంపైన సంగమేశ్వరుడు

**సంగం ఏప్రిల్ 8 ప్రభాతవార్త** మండల కేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షి సమేత సంగమేశ్వరుని బ్రహ్మోత్సవాలలో భాగంగా సంగమేశ్వరుడు అశ్వవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున స్వామి అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలు స్వీక రించారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ గును పూడి గిరి ,కమీటి సభ్యులు పర్యవేక్షించారు.



## పీఎంజేఏవైతో ఉచిత వైద్యం

### - 70ఏళ్లు నిండిన వారంత కార్డులు తీసుకోవాలి

### - ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్



**నెల్లూరు, ఏప్రిల్8,ప్రభాతవార్త-వైద్యం** ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా 70 ఏళ్లు నిండిన వృద్దులందరికి ప్రధానమంత్రి జన ఆరోగ్యయోజన స్కీమ్(పీఎం జేఏవై) ఎన్టీఆర్ వైద్య సేవ సంయుక్త కార్యక్రమం ద్వా రా సంవత్సరానికి రూ.5లక్షల ఉచిత వైద్యం అందుతుందని ఎన్టీఆర్ వైద్య సేవ(ఆరోగ్యశ్రీ) జిల్లాలో ఆర్డినేటర్ డాక్టర్ సుధీర్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని తన ఛాంబర్లో ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా మేనేజర్ వెంకటమురళితో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరించారు. ఉచిత వైద్యం పొందేందుకు పీఎంజేఏవై కార్డులు పొందాలనిసూచించారు. ఈ కార్డు పొందేందుకు తమ ఆదాయంతో పని లేదన్నారు. 70ఏళ్లు వచ్చిన వారెవరైనా కార్డును తీసుకోవాలన్నారు. ఈ కార్డును పొందిన వారు దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా నెట్‌వర్క్ ఆసుపత్రిల ద్వారా ఉచితంగా వైద్యం పొందవచ్చన్నారు. ఇప్పటికే చెన్నైలాంటి చోట్ల నెల్లూరు జిలాన వాసులు పీఎం జేఏవై కార్డు ద్వారా ఉచిత వైద్యం పొంది ఉన్నారన్నారు. కార్డులున్న వారు సంవత్సరానికి ఒక వ్యక్తికి రూ.5లక్షల చొప్పున ఉచి తవైద్యం పొందవచ్చన్నారు. త్రివర్ణ పతాకులాగా మూడు రంగులు కలిగిన పీఎం జేఏవై కార్డులను పొందేందుకు క్షేత్ర స్థాయిలోని వైద్య, ఆరోగ్యశాఖకు చెందిన ఏఎన్ఎంలు ఇంటింటికి వచ్చి ఈ కేవైసీ చేస్తున్నారన్నారు. ప్రజలు సహకరించి ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. చదువుకున్న వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎంజేఏవై.ఇన్ అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి వివరాలను ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేసుకోవచ్చన్నారు. ఇందులో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ, కుల, సర్టిఫికేట్లతో పాటు రెండు పాస్‌ఫోర్ట్‌సైజ్ ఫోటోలు, మొబైల్ నెంబరు, ఈమెయిల్ ఐడీ ఎంటర్ చేయాల్సి ఉందన్నారు. ఈ పథకంలో పేర్లు నమోదు చేయడంలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ పెన్షన్ దారులు, పొలిటీషియన్లు ఈ స్కీములోకి తీరన్నారు. మిగతా అన్ని రకాల ప్రజలు కార్డును పొందవచ్చన్నారు. 70 ఏళ్లు కన్నా తక్కువ ఉన్న వారు ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఉచిత సేవలు పొందుతారన్నారు.

## తన ఓటర్లకు అవగాహన కలిగించాలి

### - జిల్లా రెవిన్యూ అధికారి జె. ఉదయభాస్కర్ రావు



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** 18 ఏళ్ళు దాటిన ప్రతి యువత ఓటు హక్కు కలిగి ఉండే విధంగా రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. ఉదయ భాస్కర్ రావు కోరారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా చనిపోయిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించేందుకు వారి మరణ ధ్రువీకరణ పత్రాలను పొందే విధంగా వారి కుటుంబ సభ్యులను ప్రోత్స హించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి రసూల్, వై ఎస్ ఆర్ సి పి కోటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ బాల సుధాకర్ బిజెపి శ్రీనివాస్, బీఎస్పీ శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

## షెడ్యూల్డ్ కులములు అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక..

### - 51.81 కోట్లతో 1240 యూనిట్లు ..
### - ఆగస్టు 14 నుండి మే 10 లోగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్ ఓ.ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఈ ఏడాది రూ. 51.81 కోట్లతో 1240 మంది లబ్ధిదారులకు పలు యూనిట్లు మంజూరు చేయుటకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ఓ .ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సి పాలి టీలు, నగర పంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్‌లో 1240 మంది ఎస్సీ లబ్ధిదారులకు రూ. 51.81 కోట్ల విలువ గల యూనిట్లను బ్యాంకుల ద్వారా అందించనున్నామన్నారు. ఇందులో రూ. 20.46 కోట్లు సబ్సిడీ గాను రూ 28.75 కోట్లు బ్యాంకు రుణాలు గాను, రూ 2.59 కో ట్లు లబ్ధిదారుల వాటాగా నిర్ణయించడం జరిగిందనీ అన్నారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి నుండి మే 10లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 11వ తేదీ నుండి మే 20వ తేదీ వరకు లబ్ధిదారులు ఎంపిక మండల సెలెక్షన్ కమిటీ ద్వారా జరుగుతుందని, 21 నుండి 27వ తేదీ వరకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను బ్యాంకులకు ఎంపీడీవోలు పంపుతారని కలెక్టర్ తెలిపారు. మే 28 నుండి జూన్ 12 వరకు బ్యాంకులో రెండు ఖాతాలు ఓపెన్ చేసుకోవాలని, జూన్ 13 నుండి 20వ తేదీ వరకు ఎంపికైన లబ్ధి దారులకు పరిపాలనాపరమైన ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 21 నుండి ఆగస్టు 9 లోగా యూనిట్లు గ్రౌండ్ చేయాల్సి ఉంటుందన్నారు యూనిట్ల వివరాలు.. మూడు లక్షల లోపు యూనిట్లు 226, సబ్సిడీ 60 శాతం, బ్యాంకులోను 35 శాతం, లబ్ధిదారుని వాటా 5 శాతం, మూడు లక్షల నుండి 10 లక్షలు లోపు యూనిట్లు 628, సబ్సిడీ 40 శాతం, బ్యాంకు లోన్ 55 శాతం, లబ్ధిదారుని వాటా 5 శాతం, ట్రాన్స్పోర్ట్ సెక్టార్‌కు సంబంధించి 3 లక్షల లోపు యూనిట్లు 333, సబ్సిడీ 50 శాతం, బ్యాంకులోన్ 45 శాతం, లబ్ధిదారుని వాటా 5 శాతం, ట్రాన్స్పోర్ట్ సెక్టార్‌లో 3 లక్షలు నుండి 10 లక్షలు లోపు యూనిట్లు 141, వీటిలో ప్యాసెంబర్ఆటోలు 47,ఫోర్ వీలర్లు (ప్యాసింజర్ కార్లు) 47,గూడ్స్ ట్రక్కులు 47, సబ్సిడీ 50శాతం, బ్యాంకు లోన్ 45శాతం, లబ్ధిదారుని వాటా 5,అగ్రికల్చర్ సెక్టార్లు కింద డ్రోన్లు (గ్రూప్‌యాక్టివిటీ) 11,సబ్సిడీ 40శాతం,బ్యాంకులోన్ 55శాతం,లబ్ధిదారుని వాటా5శాతం, పైవిధంగా సబ్సిడీ, బ్యాంక్‌లోన్, లబ్ధిదారుని వాటా ఉంటాయని, ఎస్సి లబ్ధిదారులు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణలో ఆరోగ్యశాఖ అధికారి



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం నగ రంలో వివిధ ప్రాంతాలలో పర్యటించా రు. స్థానిక 45 వ వార్డు ఆత్మకూరు బ స్టాండ్ సమీపంలో రోడ్డు మీద పూల వ్యాపారి వేసిన నా రను తొలగించి జరి మానా విధించమని సెక్రటరీని ఆదేశించారు. 18వవార్డుహర నాథపురం, అపోలో సెంటర్ దగ్గర టమాటో ట్రక్ వ్యాపారులు రోడ్డును అపరిశుభ్రంగా చేయుచున్న కారణంగా జరిమానా విధించి మందలించారు.5 వార్డ్ మైపాడు రోడ్డు ఎం.ఆర్.పి. వైన్ షాపులో వాడుతున్న నిషేధిత డిస్పోజబుల్ గ్లాసెస్, వాటర్ ప్యాకెట్స్ గమనించి వారికి రూ. 20 వేల జరిమానా విధించారు. అక్కడ చెత్తను తగలబెట్టడం గమనించి దాన్ని ఆపి వేయించారు. స్థానిక సచివాలయ శానిటేషన్ సెక్రటరీకి మెమోజారీ చేశారు. 7/1జాఫర్ సాహెబ్ కాలువ వద్ద చెత్తను డంప్ చేయడాన్ని గమనించిన డాక్టర్, వ్యర్థాలు మొత్తం తొలగించాల్సిందిగా ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమేవ్యర్థాలను అందించాలని స్థానిక ప్రజలలో అవగాహనకల్పించాలని సెక్రటరీ/ ఇన్స్పెక్టర్ సూ పర్వైజర్ లను ఆదేశించారు. సంబంధిత సచివాలయ శానిటేషన్ సెక్రటరీకి మెమో జారీ చేశారు.

## ఘనంగా ఏకాంత సేవ



**కోవూరు, ఏప్రిల్8ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వేంచేసి ఉన్న సీతాలక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామ స్వామికి నవ మహోత్సవాల సందర్భంగా మంగళవారం ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేకం, పూజా కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ వాసవీ సేవా భక్త బృందం వ్యవహరించారు. ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రమేష్‌బాబు, భక్తులు ఉన్నారు.